నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం అక్టోబర్ 31 2025
suryachitramagazine@gmail.com





# చిత్ర సీమకు అండగా సీఎం...
# ...వివాదాలు ముగిసినట్టేనా..?

సూర్య www.suryaa.com నేటి దినపత్రిక
సినిమా ప్రత్యేక అనుబంధం చిత్ర
శుక్రవారం అక్టోబర్ 31 2025




# చిత్ర సీమకు అండగా సీఎం... వివాదాలు ముగిసినట్టేనా..?

హైడ్రా ఏర్పాటు తర్వాత తొలి ఆపరేషన్ ఎన్ కన్వేన్షన్ మీద ప్రయోగించిన సీఎం.. సినీ ఇండస్ట్రీకి దూరం అన్నట్టు వ్యవహరించారు. ఆ తర్వాత అల్లు అర్జున్ వ్యవహారంతో మళ్లీ వివాదం పెద్దదైంది. సినీ పెద్దలంతా చర్చలకు ప్రయత్నాలు చేసినా మొదట్లో సఫలం కాలేదు. ఆ తర్వాత మంత్రి కొండా సురేఖ .. హీరో నాగార్జున వ్యవహారంలో చేసిన వ్యాఖ్యలతో మరింత దుమారం రేగింది. సీఎం కూడా ఈ వివాదాన్ని చూస్తూ ఊరుకున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సినీ ఇండస్ట్రీకి ప్రభుత్వానికి దూరం దూరం అని టాక్ వచ్చింది. కానీ, ఆ తర్వాత నుంచి సినీ పెద్దల చర్చలు ఫలించాయి. అప్పటి నుంచి ఎంతో కొంత రెండు వర్గాల మద్య అనుకూలత పెరిగింది. ఇప్పుడు సినీ కార్మికుల అభినందన సభతో సీఎం చాలా వరాలు ఇచ్చారు. దీంతో వివాదాం ముగిసినట్టే అనే చర్చ మొదలైంది.

## హాలీవుడ్ చేద్దామన్న సీఎం

తెలుగు సినీ పరిశ్రమను అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టడమే తమ ప్రభుత్వ ధ్యేయమని, టాలీవుడ్ అభివృద్ధికి తన వంత సహకారం ఎప్పటికీ ఉంటుందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సినీ కార్మికుల సమ్మె పరిష్కారానికి సహకరించిన రేవంత్ రెడ్డికి టాలీవుడ్ నిర్మాతలు, దర్శకులు ధన్యవాదాలు తెలిపారు. జూబ్లీహిల్స్ లోని నివాసంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పలువురు సినీ నిర్మాతలు, దర్శకులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. సినిమా పరిశ్రమ ప్రాధాన్యత, అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకోబోయే చర్యలను వివరించారు. "సినిమా పరిశ్రమలో పని వాతావరణం సానుకూలంగా ఉండాలి. త్వరలోనే సినిమా కార్మికులను కూడా పిలిచి మాట్లాడతాను. ప్రభుత్వం నుంచి పరిశ్రమకు పూర్తి సహకారం ఉంటుంది. కొత్తగా పరిశ్రమలోకి వచ్చే వారికి నైపుణ్యాలు పెంచే దిశగా చర్యలు తీసుకోవాలి. ఈ క్రమంలో నైపుణ్యాల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పస్ ఫండ్‌ను ఏర్పాటు చేయడం మంచిదంటూ తెలుగు చిత్ర పరిశ్రమకు చెందిన కార్మికులపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు కురిపించారు. సినీ కార్మికుల కోసం వెల్ఫేర్ ఫండ్ ఏర్పాటు చేసి, ప్రభుత్వం తరపున రూ.10 కోట్లు డిపాజిట్ చేస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా, స్కిల్ యూనివర్సిటీలో సినిమా పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. తెలుగు సినిమా పరిశ్రమ ఇప్పటికే అంతర్జాతీయ స్థాయికి చేరిందని, తెలంగాణలో ఇది అత్యంత ముఖ్యమైన పరిశ్రమగా నిలిచిందని గుర్తు చేశారు. ఇటీవల కార్మికుల సమ్మె విరమణలో ప్రభుత్వం చొరవ చూపిందని, భవిష్యత్తులో నిర్మాతలు%–%కార్మికుల అంశంలో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని చెప్పారు.



## సినిమా పరిశ్రమకు మానిటరింగ్ అవసరం

సినిమా కార్మికుల పట్ల నిర్మాతలు మానవత్వంతో వ్యవహరించాలని, నిర్మాతలు, కార్మికులు, రాష్ట్ర ప్రభుత్వం కలిసి ఒక సమగ్ర విధానాన్ని రూపొందిస్తే పరిశ్రమకు మేలు జరుగుతుందని సీఎం అభిప్రాయపడ్డారు. "సినిమా పరిశ్రమకు మానిటరింగ్ అవసరం ఉంది. పరిశ్రమకు కావలసిన అంశాలను సమగ్రంగా లిఖించుకునే కొత్త పుస్తకాన్ని సిద్ధం చేద్దాం. ఎవ్వరైనా వ్యవస్థలను నియంత్రించడానికి ప్రయత్నిస్తే ప్రభుత్వం సహించదు. అందరూ చట్ట పరిధిలోనే పని చేయాలి. హైదరాబాద్‌లో అంతర్జాతీయ సినిమాల చిత్రీకరణలు జరుగుతు న్నాయని, తెలుగు సిని మాల షూటింగ్ ఎక్కు వగా తెలంగాణలోనే జరిగేలా చూడండి. అంతర్జా తీయ స్థాయిలో తెలుగు సినిమా పరిశ్రమను నిల బెట్టడమే తమ ధ్యేయం" అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## అంతకు ముందు కూడా హామీ

జూబ్లీ హిల్స్‌లోని నివాసంలో సీఎం రేవంత్ రెడ్డిని తెలుగు సినిమా ప్రముఖులు రెండు నెలల కిందట కలిశారు. ఈ సమావేశానికి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజు హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన సినీ నిర్మాతలలో అల్లు అరవింద్, డి. సురేష్ బాబు, జెమిని కిరణ్, స్రవంతి రవికిశోర్, నవీన్ ఎర్నేని, వంశీ, బాపినీడు, డివివి దానయ్య, గోపి, చెరుకూరి సుధాకర్, సాహు, అభిషేక్ అగర్వాల్, విశ్వ ప్రసాద్, అనిల్ సుంకర, శరత్ మరార్, ఎన్వీ ప్రసాద్, ఎస్కేన్, రాధామోహన్, దాము తదితరులు పాల్గొన్నారు. దర్శకులలో త్రివిక్రమ్ శ్రీనివాస్, బోయపాటి శ్రీనివాస్, కొరటాల శివ, సందీప్ రెడ్డి వంగా, వంశీ పైడిపల్లి, అనిల్ రావిపూడి, వెంకీ కుడుముల ఉన్నారు.

## ఇది సాధ్యమా..?

త్వరలోనే సినీ కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని, సినిమాలకు టికెట్ల రేట్లు పెంచుకునేందుకు ప్రభుత్వం జీవో ఇవ్వాలంటే... అలా వచ్చే ఆదాయంలో 20 శాతం వాటా కార్మికుల వెల్ఫేర్‌కు ఇవ్వాల్సిందేనని సీఎం అనడం కొంత అయోమయంగానే మారింది. ఎందుకంటే దీనికి నిర్మాతలు అంగీకరించరు. కానీ, సీఎం ఒప్పించేందుకు ప్రయత్నాలు చేస్తామన్నారు. హైదరాబాద్ కేంద్రంగా ఉన్న తెలుగు సినీ పరిశ్రమ ఆస్కార్ అవార్డు స్థాయికి గుర్తింపు పొందిందంటే... నటుడు, దర్శకులే కాకుండా సినీ కార్మికుల శ్రమ కూడా ఉందని రేవంత్ రెడ్డి అన్నారు. తెలుగు చిత్ర పరిశ్రమ విజయంలో కార్మికుల శ్రమ ఉందని కార్మికుల పక్షాన మాట్లాడం కార్మికుల్లో ఆనందం నింపింది.

## కమిటీ ఏం చేస్తోంది..?

తెలుగు సినీ పరిశ్రమలో పని చేసే కార్మికుల సమస్యల పరిష్కారం దిశగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వే స్తోంది. ఈ క్రమంలో సినీ కార్మికుల సమస్యలు తెలుసు కుని, వాటి పరిష్కారం కోసం ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది. ఈ కమిటీకి ఛైర్మన్‌గా కార్మిక శాఖ కమి షనర్ దాన కిశోర్ వ్యవహరించను

3వ పేజీలో...

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం అక్టోబర్ 31 2025 



2వపేజీ తరువాయి...

కార్మిక సంఘం నాయకులు, ఇతర ప్రముఖులు ఈ కమిటీలో సభ్యులుగా నియమితులయ్యారు. కార్మికశాఖ కమిటీలో సభ్యులుగా ఉన్నారు.

సినీ కార్మికుల జీతాలు, పనివేళలు, భద్రతే ముఖ్యంగా..

# సినిమా పరిశ్రమకు మానిటరింగ్ అవసరం

**సినిమా కార్మికుల పట్ల నిర్మాతలు మానవత్వంతో వ్యవహరించాలని, నిర్మాతలు, కార్మికులు, రాష్ట్ర ప్రభుత్వం కలిసి ఒక సమగ్ర విధానాన్ని రూపొందిస్తే పరిశ్రమకు మేలు జరుగుతుందని సీఎం అభిప్రాయపడ్డారు. "సినిమా పరిశ్రమకు మానిటరింగ్ అవసరం ఉంది. పరిశ్రమకు కావలసిన అంశాలను సమగ్రంగా లిఖించుకునే కొత్త పుస్తకాన్ని సిద్ధం చేద్దాం. ఎవ్వరైనా వ్యవస్థలను నియంత్రించడానికి ప్రయత్నిస్తే ప్రభుత్వం సహించదు. అందరూ చట్ట పరిధిలోనే పని చేయాలి. హైదరాబాద్‌లో అంతర్జాతీయ సినిమాల చిత్రీకరణలు జరుగుతు న్నాయని, తెలుగు సిని మాల షూటింగ్ ఎక్కు వగా తెలంగాణలోనే జరి గేలా చూడండి. అంతర్జా తీయ స్థాయిలో తెలుగు సినిమా పరిశ్రమను నిల బెట్టడమే తమ ధ్యేయం" అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.**





అడిషనల్ కమిషనర్ కన్వీనర్, సభ్యుడిగా ఉంటారు. తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నుంచి కేఎల్ దామోదర్ ప్రసాద్, నిర్మాత యార్లగడ్డ సుప్రియ సభ్యులుగా ఉంటారు. తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్, అనుబంధ యూనియన్ నుంచి వల్లభనేని అనిల్ కుమార్, అమ్మిరాజు కనుమిల్లి సైతం ఈ

తొలిసారిగా ఈ కమిటీ ఏర్పాటు చేయడంతో సినీ పరిశ్రమకు సంబంధించిన వివిధ అంశాలను చర్చించి, కార్మికులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కొన్ని రోజుల కిందట కొందరు టాలీవుడ్ ప్రముఖ నిర్మాతలు, దర్శకులు సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయిన

సమయంలో కమిటీ ఏర్పాటుపై ప్రస్తావించారు. తాజాగా కమిటీ ఏర్పాటు చేసింది తెలంగాణ ప్రభుత్వం. ముఖ్యంగా, కార్మికుల జీతాలు, పనివేళలు, భద్రతా ప్రమాణాలు, ఇతర సంబంధిత అంశాలను కమిటీ పరిశీలించనుంది. ఈ కమిటీ ఏర్పాటు నుంచి రెండు నెలల్లో సినీ కార్మికుల సమస్యలపై తెలంగాణ ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పించాలని సమయం కేటాయించారు. ఈ నివేదికలో, సినీ పరిశ్రమలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు, చట్టాలు, నిబంధనల మార్పులు ప్రతిపాదించనున్నారు.

## కలిసి వస్తే మంచిదే

ఇప్పటికే ప్రభుత్వం, సినీ ఇండస్ట్రీ మధ్య వివాదాలు ఉన్నాయనే అంటున్నారు విశ్లేషకులు. ఇలాంటి సమయంలో కార్మికుల కోసం సీఎం తీసుకున్న నిర్ణయాలు మంచివేనంటున్నారు. కానీ, వీటికి నిర్మాతలు, దర్శకులు సహాకారం అందించాల్సిన అవసరం అనివార్యం. అలా అయితేనే.. రెండు వర్గాలకు ఉపశమనం. కానీ, సినీ వర్గం ముందుకు రాకుంటే మాత్రం సీఎం తో మళ్లీ విభేదాలు మొదలైనట్టే. ఏం చేస్తారో.. మరి చూడాల్సిందే.











# ఈ వారం ఓటీటీ సినిమాలు.. ఆడియన్స్?కు మాస్ విందు

ఎప్పటిలాగే ఈ వారం కూడా థియేటర్/ఓటీటీ సినిమాలు ప్రేక్షకుల ముందుకు వస్తున్నాయి. అయితే, గత వారాలకు భిన్నంగా, కొంచెం మసాలా బాగా దట్టించి, మాస్ విందు ఇచ్చేలా ఉన్నాయి. ఇందులో డిఫరెంట్ జోనర్లో తెరకెక్కిన కొత్త కంటెంట్ సినిమాలు థియేటర్లలోకి వస్తుండగా.. మైథికల్, యాక్షన్, డ్రామా, ఫాంటసీ, ఫీల్‌గుడ్, హారర్ జోనర్ మూవీస్ ఓటీటీలో దర్శనం ఇస్తున్నాయి. మరి ఆ సినిమాలేంటీ? ఎలాంటి కథతో వస్తున్నాయి? ఎక్కడ స్ట్రీమ్ అవ్వనున్నాయి? అనేది చూసేద్దాం.

**థియేటర్ సినిమాలు...** మాస్ జాతర: రవితేజ, శ్రీలీల జంటగా భాను భోగవరపు దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'మాస్ జాతర'. సితార ఎంటర్ టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. శుక్రవారం అక్టోబర్ 31న సినిమా థియేటర్లలో విడుదల కానుంది. ఫుల్ యాక్షన్ ఎంట ర్‌టైనర్‌గా వస్తున్న ఈ మూవీపై భారీ అంచనాలున్నాయి. ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్ గమనిస్తే.. కంప్లీట్ మాస్ ఎలిమెంట్స్‌తో పాటు ఎంటర్‌టైన్ చేసేలా ఉన్నాయి. సాంగ్స్ కూడా మంచి మాస్ మసాలా అందించేలా ఉన్నాయి. రవితేజ మాస్ స్టెప్పులు, శ్రీలీల ఎనర్జిటిక్ డ్యాన్స్ సోషల్ మీడియాలో దుమ్మురేపుతున్నాయి. ఈ సినిమా ఆడియన్స్ కు ఫుల్ మాస్ విందే అని చెప్పుకోవాలి.

**'బాహుబలి: ది ఎపిక్'...**తెలుగు సినిమా స్థాయిని ప్రపంచానికి చాటి చెప్పిన మూవీ 'బాహుబలి'. దర్శక ధీరుడు రాజమౌళి తెరకెక్కించిన ఈ మూవీ రిలీజై పదేళ్లు పూర్తయింది. ఈ సందర్భంగా మేకర్స్ 'బాహుబలి: ది ఎపిక్' పేరుతో ఈ రెండు భాగాలను కొత్తగా ఎడిట్ చేసి, సాంకేతికంగా మెరుగుపరచిన ఒకే చిత్రంగా ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. భారతదేశంలో అక్టోబర్ 31, 2025న విడుదల కానుంది.అయితే, అమెరికా మార్కెట్‌లో మాత్రం అభిమానుల అంచనాలకు తగ్గట్టుగా రెండు రోజుల ముందే, అక్టోబర్ 29నే ప్రీమియర్ షోలను ప్రదర్శించనున్నారు. ఇపుడు ఈ ప్రెస్టీజియస్ ఫిల్మ్ సుమారు 3 గంటలా 44 నిమిషాల నిడివితో ఆడియన్స్ ను అలరించనుంది. మరి ఎలాంటి కట్స్ తో రానుందో తెలియాల్సి ఉంది.

**ఆర్యన్...** విష్ణు విశాల్ హీరోగా కె ప్రవీణ్ రూపొందించిన చిత్రం 'ఆర్యన్'. శుభ్ర, ఆర్యన్ రమేష్, విష్ణు విశాల్ కలిసి నిర్మించారు. శుక్రవారం అక్టోబర్ 31న తెలుగు, తమిళ భాషల్లో విడుదల కానుంది. క్రైమ్ అండ్ థ్రిల్లర్ జానర్లో మూవీ తెరకెక్కింది. ఇటీవలే ఆర్యన్ టీజర్, ట్రైలర్ రిలీజ్ చేయగా అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది.ఓ హత్య దర్యాప్తుతో విష్ణు విశాల్ పాత్రను ఆసక్తికరంగా పరిచయం చేస్తూ సాగిన టీజర్, ట్రైలర్ ప్రేక్షకులను డార్క్ అండ్ ఇంటెన్స్ వరల్డ్‌లోకి తీసుకెళ్లేలా ఉన్నాయి. ఓ సైకో తాను ఎవరిని హత్య చేయబోతున్నాడో గంట ముందు అనౌన్స్ చేసి మరీ మర్డర్? చేస్తుంటాడు. ఆ గంటలోపు అతన్ని పట్టుకోగలగాలి. ఇలాంటి క్రైమ్ కాన్సెప్ట్ తో వస్తున్న ఆర్యన్.. ఎలాంటి థ్రిల్ ఇస్తుందో చూడాలి!!

**కర్మణ్యే వాధికారస్తే ...** శత్రు, బ్రహ్మాజీ, మహేంద్రన్ ముఖ్య పాత్రల్లో తెరకెక్కిన మూవీ 'కర్మణ్యే వాధికారస్తే'. అంటే "మీకు పని చేసే హక్కు మాత్రమే ఉంది, ఫలితంపై కాదు" అని అర్థం. ఇది భగవద్గీతలోని రెండవ అధ్యాయం, 47వ శ్లోకం. అమర్ దీప్ చల్లపల్లి డైరెక్ట్ చేసిన ఈ మూవీ దర్శకుడు. ప్రస్తుత నేర ప్రపంచంలో జరుగుతున్న నిజజీవిత ఘటనల ఆధారంగా మూవీ రూపొందింది. అక్టోబరు 31న థియేటర్లలోకి రానుంది.

**'ది తాజ్ స్టోరీ'...** బాలీవుడ్ సీనియర్ నటుడు పరేశ్ రావల్ ప్రధాన పాత్రలో నటించిన మూవీ 'ది తాజ్ స్టోరీ'. తుషార్ అమ్రిష్ గోయల్ తెరకెక్కించిన ఈ మూవీ ప్రపంచ వింతల్లో ఒకటైన తాజ్ మహల్ వెనుక దాగి ఉన్న రహస్యాలను చూపించబోతుంది. ఈ నెల 31న థియేటర్లలో మూవీ విడుదల కానుంది.

**ఓటీటీల కొత్త స్ట్రాటజీ..** జయాపజయాలతో సంబంధం లేకుండా నెల రోజులు తిరగక ముందే కొత్త సినిమాలన్నీ ఓటీటీలో వచ్చేస్తున్నాయి. 'ఆల్‌టైమ్ ఇండస్ట్రీ హిట్' అంటూ పోస్టర్లు పడిన కొద్దిరోజులకే 'ఓటీటీలో స్ట్రీమింగ్‌కు రెడీ' అనే ప్రకటనతో ప్రేక్షకులు సైతం ఆశ్చర్యపోతున్నారు. దీని వెనుక ఓటీటీలు కొత్త స్ట్రాటజీ అనుసరిస్తున్నాయా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఇంతకీ అదేంటి?

ఇటీవల విడుదలై బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకున్న చిత్రాలన్నీ నెల రోజుల్లోపే ఓటీటీకి వచ్చేశాయి. 'లిటిల్ హార్ట్స్' థియేటర్‌లో మంచి విజయాన్ని అందుకుంది. ముఖ్యంగా యూత్‌కు బాగా కనెక్ట్ అయింది. ఇక సోషల్‌మీడియా వేదికగా వీడియోలు, మీమ్స్‌తో ఒక ట్రెండ్ నడిచింది. 'ఓజీ' రాక, దసరా పండగ నేపథ్యంలో సిని మాను ఓటీటీకి తీసుకొచ్చేశారు. ఆ స్ట్రాటజీ ఫలించింది. తక్కువ సమయం లోనే 100 మిలియన్ స్ట్రీమింగ్ మినిట్స్‌తో రికార్డు సృష్టించింది. ఆ తర్వాత 'మిరాయ్' వంతు వచ్చింది. తేజ సజ్జా నటించిన ఈ ఫాంటసీ అడ్వెంచర్ ఫిల్మ్ కూడా నెల తిరగకుండానే ఓటీటీలో స్ట్రీమింగ్‌కు వచ్చేసింది. దీపావళి పం డగకు కుటుంబ ప్రేక్షకులను అలరించడానికంటూ దీనిని కూడా స్ట్రీమింగ్‌కు తీసుకొచ్చారు. అందుకు తగినట్లుగానే భారత్ సహా వివిధ దేశాల్లో టాప్ ట్రెండింగ్‌లో నిలిచింది.

**మొన్న 'ఓజీ'.. నేడు 'కాంతార'...** పవన్ కల్యాణ్ అభిమానులకు మంచి ట్రీట్ ఇచ్చిన మూవీ 'ఓజీ'. సెప్టెంబరు 25న వచ్చిన ఈ మూవీ అక్టోబరు 23న స్ట్రీమింగ్‌కు వచ్చేసింది. థియేటర్‌లో మంచి రన్‌లో ఉండగానే ఓటీటీకి తెచ్చేశారు. ఇప్పుడు 'కాంతార: చాప్టర్1'ది అదే పరిస్థితి. ఇప్పటివరకూ ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద రూ.800 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. మంచి థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే మూవీగా రిషబ్‌శెట్టి దీన్ని తీర్చిదిద్దారు. రూ.1000 కోట్ల మార్కును చేరుకుంటుందని అందరూ అనుకుంటున్న తరుణంలో ఓటీటీ స్ట్రీమింగ్ తేదీని ప్రకటించారు. కర్ణాటకలో ఇప్పటికీ థియేటర్‌లో మంచి ఆక్యుపెన్సీతో నడుస్తోంది. ఈ క్రమంలో ఓటీటీ డేట్ రావడంతో థియేటర్‌కు వెళ్లి చూసే వారి సంఖ్య గణనీయంగా పడిపోనుందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

**ఓటీటీల కొత్త స్ట్రాటజీ..** 'దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకో'వాలంటారు. ప్రస్తుతం ఓటీటీల పరిస్థితి చూస్తే అలాగే ఉంది. చాలా సినిమాలు విడుదలకు ముందే డీల్స్ పూర్తి చేసుకుంటున్నాయి. అగ్ర కథానాయకుల సినిమాలకైతే భారీ మొత్తం చెల్లించి హక్కులు దక్కించుకుంటున్నాయి. దీంతో జయాపజయాలతో సంబంధం లేకుండా అగ్రిమెంట్ ప్రకారం స్ట్రీమింగ్‌కు తీసుకొచ్చేస్తున్నాయి. ఇటీవల విడుదలైన సినిమాలే అందుకు ఉదాహరణ. ఇందుకు కారణం.. విజయవంతమైన చిత్రాలకు అటు థియేటర్స్‌తో పాటు, ఇటు సోషల్ మీడియాలోనూ మంచి బజ్ ఉంటోంది. ప్రస్తుతం ఎంత పెద్ద సినిమా అయినా నాలుగు వారాలకు మించి థియేటర్‌లో ఆడటం లేదు. హీరోల అభిమానులు, యూత్, థియేటర్‌లోనే సినిమా చూడాలనుకునేవాళ్లు మొదటి రెండు వారాల్లో చూసేస్తున్నారు. మూవీ బాగుందని టాక్ వస్తే, రెండో వారం నుంచి కుటుంబ ప్రేక్షకులు వీళ్లకు జత కలుస్తున్నారు. లార్జర్ దేన్ లైఫ్ మూవీస్‌కు తప్ప చాలా వరకూ నాలుగో వారానికి ఆక్యుపెన్సీ తగ్గిపోతోంది. సరిగ్గా అలాంటి సమయంలోనే ఓటీటీలోకి తీసుకొస్తుండటంతో థియేటర్ మూవీ చూడలేకపోయిన వాళ్లు వెంటనే ఓటీటీలో చూసేస్తున్నారు. కోట్లు పెట్టి కొన్న సినిమాకు ఆదరణ ఉండటంతో ఓటీటీలకూ కలిసొస్తోంది. ఇదే సూత్రాన్ని విజయవంతమైన చిత్రాలకూ అమలు చేస్తుండటంతో ఓటీటీల్లో వాటికి మరింత ఆదరణ లభిస్తోంది. రెండు మూడు రోజుల్లో మిలియన్ల కొద్దీ స్ట్రీమింగ్ మినిట్స్‌ను సొంతం చేసుకుంటూ టాప్ ట్రెండింగ్‌లో నిలుస్తున్నాయి. స్ట్రీమింగ్ విషయంలో దక్షిణాది చిత్రాలు నాలుగు వారాలకే ఓటీటీకి వస్తుండగా, బాలీవుడ్ మూవీస్ మాత్రం 8 వారాల తర్వాతే ఓటీటీలో వస్తుండటం గమనార్హం. ఇటీవల విడుదలైన సినిమాల్లో 'కొత్తలోక: చాప్టర్1' ఒక్కటి మినహాయింపు. ఎలాంటి అంచనాలు లేకుండా ఆగస్టు 28న విడుదలైన ఈ మూవీ ఇప్పుడు అక్టోబరు 31న స్ట్రీమింగ్‌కు వస్తోంది. అంటే సినిమాను 8 వారాల పాటు హోల్డ్ చేశారు. మరి ఇది ముందుగానే జరిగిన అగ్రిమెంటా? లేక నిర్మాణ సంస్థ వినతి మేరకు ఆపారా? అన్నది తెలియదు కానీ, అత్యధిక వసూళ్లు సాధించిన తొలి మలయాళీ చిత్రంగా 'లోక' రికార్డు సృష్టించింది. ఎట్టకేలకు ఓటీటీలోకి వస్తోంది.

థియేటర్లలో కొత్త సినిమాలు ఎంత ఉత్సాహం కలిగిస్తాయో, ఇప్పుడు ఓటీటీ వేదికలు కూడా అంతే హంగామా సృష్టిస్తున్నాయి. ప్రతి వారం ప్రేక్షకుల ముందుకు కొత్త కంటెంట్, విభిన్న కథలు, సూపర్ థ్రిల్లింగ్ సిరీస్‌లు తీసుకొచ్చే ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ ఇప్పుడు సినీ ప్రియులకు మరోసారి ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ వారం ప్రేక్షకుల కోసం నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్, జియోహాట్‌స్టార్ వంటి ప్లాట్‌ఫామ్‌లు వైవిధ్యమైన సినిమాలతో సందడి చేయబోతున్నాయి. డ్రామా, యాక్షన్, ఫాంటసీ, ఫీల్‌గుడ్ ఎమోషన్స్ అన్నీ ఈ వారం ఓటీటీ లిస్ట్‌లో ఉన్నాయి.

**ధనుష్ 'ఇడ్లీ కొట్టు' ఇప్పుడు మీ ఇంటికే!**

"జీవితంలో మనం చేసే పనిని ఆదాయం కోసం మాత్రమే కాదు, ఆస్వాదిస్తూ కూడా చేయాలి" ఈ మాటలే 'ఇడ్లీ కొట్టు' సినిమా సారాంశం. నటుడిగా తన ప్రతిభను నిరూపించుకున్న ధనుష్, ఈసారి దర్శకుడిగా కూడా తన సత్తా చాటారు. నిత్యామీనన్ కథానాయికగా నటించిన ఈ గ్రామీణ నేపథ్యంలో సాగే కథ, మానవీయ విలువలను చక్కగా చూపిస్తుంది. చిన్న పట్టణంలో ఇడ్లీ కొట్టు నడిపే వ్యక్తి జీవితంలోని స్ఫూర్తిదాయక ప్రయాణమే ఈ సినిమా హృదయం. అరుణ్ విజయ్, షాలినీ పాండే, సత్యరాజ్ కీలక పాత్రల్లో నటించారు. థియేటర్లలో మంచి స్పందన అందుకున్న ఈ సినిమా ఇప్పుడు బుధవారం నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది.

**'లోక చాప్టర్ 1: చంద్ర' లేడీ సూపర్ హీరో అద్భుతం...** మలయాళంలో విడుదలై విమర్శకుల ప్రశంసలు అందుకున్న మరో సెన్సేషనల్ ఫాంటసీ థ్రిల్లర్ 'లోక చాప్టర్ 1: చంద్ర'. సూపర్ హీరో కాన్సెప్ట్‌లో రూపొందిన ఈ చిత్రంలో కల్యాణి ప్రియదర్శన్ సూపర్ పవర్స్ ఉన్న చంద్ర పాత్రలో నటించి ప్రేక్షకుల్ని ఆశ్చర్యపరిచింది. ఆమెతో పాటు నస్లేన్ కూడా ప్రధాన పాత్రలో కనిపించారు. డొమినిక్ అరుణ్ దర్శకత్వంలో దుల్కర్ సల్మాన్ నిర్మించిన ఈ సినిమా బాక్సాఫీసులో రికార్డు వసూళ్లు సాధించింది. మలయాళంలో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా చరిత్ర సృష్టించింది. లోక ప్రపంచంలో చంద్ర సాహసాలు, ఆ మిస్టీరియస్ పవర్స్ వెనుక ఉన్న రహస్యం ప్రేక్షకుల్ని కట్టిపడేస్తాయి. ఈ లేడీ సూపర్ హీరో చిత్రం శుక్రవారం నుంచి జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ కానుంది.

**కాంతార: చాప్టర్ 1ధర్మానికి ప్రతీకగా రిషబ్ శెట్టి...** "మనిషి అధర్మం వైపు వెళ్లినప్పుడు, ధర్మాన్ని కాపాడటానికి దేవుడు తన గణాన్ని పంపుతాడు%""%" ఈ లైన్‌నే 'కాంతార: చాప్టర్ 1' సినిమా ఆత్మ. రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం థియేటర్లలో విడుదలైనప్పటి నుంచి సెన్సేషన్‌గా మారింది. రుక్మిణీ వసంత్, గుల్షన్ దేవయ్య, జయరామ్ తదితరులు నటించిన ఈ సినిమాలో భూదేవతా భక్తి, ఆధ్యాత్మికత, మానవ విలువలు అద్భుతంగా మిళితమయ్యాయి. రిషబ్ నటన, సంగీతం, మట్టి పరిమళాలు అద్దుకున్న నేటివిటీ ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశాయి. ఈ చిత్రం ఇప్పుడు శుక్రవారం అమెజాన్ ప్రైమ్‌లో విడుదల అవుతోంది.

ఈ వారం ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు ప్రేక్షకులకు ఎమోషన్, ఫాంటసీ, స్పిరిట్యువాలిటీ అన్నీ మేళవించిన ఎంటర్‌టైన్‌మెంట్ విందు ఇవ్వబోతున్నాయి. ఇక థియేటర్‌కు వెళ్లాల్సిన అవసరం లేదు మొబైల్, టీవీ స్క్రీన్ ముందే ఈ వారం వినోదాల పండుగ మొదలవుతోంది!

**ఓటీటీ సినిమాలు:**

నెట్‌ఫ్లిక్స్:

ది అసెట్- (డానిష్ క్రైమ్, థ్రిల్లర్)- అక్టోబర్ 27

'ఇడ్లీ కొట్టు' (తెలుగు డబ్బింగ్ తమిళ ఫ్యామిలీ డ్రామా)- అక్టోబర్ 29

బల్లాడ్ ఆఫ్ ఏ స్మాల్ ప్లేయర్ (అమెరికన్ సైకలాజికల్ థ్రిల్లర్)- అక్టోబర్ 29

అలీన్ : అక్టోబర్ 30 నుండి స్ట్రీమింగ్.

ది మాన్‌స్టర్ ఆఫ్ ఫ్లోరెన్స్ (తెలుగు డబ్బింగ్ ఇటాలియన్ క్రైమ్ థ్రిల్లర్ వెబ్ సిరీస్)- అక్టోబర్ 22

(తెలుగు గ్యాంగ్‌స్టర్ యాక్షన్ థ్రిల్లర్)- అక్టోబర్ 23

కురుక్షేత్ర పార్ట్ 2 (తెలుగు డబ్బింగ్ హిందీ మైథలాజికల్ వార్ యాక్షన్ యానిమేషన్)- అక్టోబర్ 24

ఏ హౌజ్ ఆఫ్ డైనమైట్ (తెలుగు డబ్బింగ్ ఇంగ్లీష్ పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్)- అక్టోబర్ 24 జియోహాట్‌స్టార్: 'లోక చాప్టర్ 1: చంద్ర' (తెలుగు డబ్బింగ్ మలయాళ సూపర్ హీరో ఫాంటసీ)- అక్టోబర్ 31




# అన్నపూర్ణ నుంచి షిఫ్టింగ్




బిగ్గెస్ట్ రియాలిటీ షో బిగ్ బాస్ హిందీతో పాటు సౌత్ భాషలన్నిటిలో వస్తుంది. బిగ్ బాస్ తెలుగులో ప్రస్తుతం సీజన్ **9** కొనసాగుతుంది. ఐతే సీజన్ **1** ఎన్టీఆర్ హోస్ట్ గా చేయగా బిగ్ బాస్ తెలుగు సీజన్ **2** నాని హోస్ట్ గా చేశాడు. ఇక సీజన్ **3** నుంచి ప్రస్తుతం వస్తున్న సీజన్ **9** వరకు మన కింగ్ నాగార్జున హోస్ట్ గా కొనసాగుతున్నారు. దాదాపు **6** సీజన్స్ నుంచి నాగార్జున హోస్ట్ గా బిగ్ బాస్ లవర్స్ ని అలరిస్తున్నారు. ఐతే బిగ్ బాస్ నాగార్జున హోస్ట్ గా చేయడానికి మరో రీజన్ ఆ హౌస్ సెట్ అన్నపూర్ణ స్టూడియోస్ లో ఉండటమే.

అన్నపూర్ణ స్టూడియోస్ లో బిగ్ బాస్ సెట్,, సిటీ సెంటర్ లో అన్నపూర్ణ స్టూడియోస్ లో బిగ్ బాస్ తెలుగు సెట్ ఉంటుంది. సీజన్ **3** నుంచి ఇక్కడే హౌస్ నిర్మించడం.. నాగార్జున హోస్ట్ చేయడం జరుగుతుంది. ఐతే బిగ్ బాస్ సీజన్ **10** మాత్రం అన్నపూర్ణ స్టూడియోస్ నుంచి బయటకు వెళ్తున్నట్టు తెలుస్తుంది. బిగ్ బాస్ రియాలిటీ షోని ఎండిమోల్ సంస్థ నిర్వహిస్తుంది. ఐతే సీజన్ **9**తో అన్నపూర్ణ స్టూడియోస్ తో వాళ్ల అగ్రిమెంట్ పూర్తవుతుందట. అందుకే సీజన్ **10**ని వారి కొత్త వెన్యూలో సొంతంగా బిగ్ బాస్ హౌస్ నిర్మించి అక్కడ షో రన్ చేసే ప్లాన్ చేస్తున్నారట. సో బిగ్ బాస్ సీజన్ **10** మాత్రం అన్నపూర్ణ స్టూడియోలో ఉండే ఛాన్స్ లేదు. అంతేకాదు బిగ్ బాస్ సీజన్ **10** కింగ్ నాగార్జున హోస్ట్ గా చేసే అవకాశం కూడా లేకపోవచ్చని టాక్. సీజన్ **3** నుంచి సీజన్ **9** వరకు కొనసాగించిన నాగార్జున బిగ్ బాస్ హోస్ట్ గా గుడ్ బై చెప్పే అవకాశాలు ఉన్నాయట.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం అక్టోబర్ 31 2025


పాపం కృతి శెట్టికి బ్యాడ్ టైం నడుస్తోంది. ఉప్పెన లాంటి బ్లాక్ బస్టర్‌తో టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చింది. మొదటి సినిమానే ఆ రేంజ్‌లో హిట్ అవడంతో ఇక ఈ అమ్మడును ఆపడం ఎవరితరం కాదు అనుకున్నారు అంతా. మెగాస్టార్ చిరంజీవి సైతం అదే చెప్పాడు. అవకాశాలు కూడా అలానే వచ్చాయి. కానీ, ఆమె నటించిన ఒక్క సినిమా కూడా హిట్ అవలేదు. అందుకే, ఈ అమ్మడుకు అవకాశాలు తగ్గుతూ వచ్చాయి. ఇక టాలీవుడ్ గురించి చెప్పడం అనవసరం. శర్వానంద్‌తో చేసిన మనమే సినిమా తరువాత ఒక్క అవకాశం కూడా రాలేదు. ఇక అప్పటి నుంచి ఇతర భాషల్లో అవకాశాల కోసం ఎదురు చూసింది. తమిళ, మళయాళ ఇండస్ట్రీలో ఒకటి, రెండు సినిమాలు చేసింది. కానీ, అక్కడ కూడా సమె సీన్ రిపీట్ అయ్యింది. ఇక చేసేది లేక అవకాశాల కోసం బాలీవుడ్ బాటపట్టింది. ఈక్రమంలోనే ఆమెకు బాలీవుడ్ సీనియర్ హీరో గోవిందా కుమారుడు యశ్వర్ధన్‌తో నటించే అవకాశం దక్కించుకుంది. కనీసం ఈ సినిమాతో అయినా హిట్ అందుకొని వరుస అవకాశాలు దక్కించుకుంటుంది అనుకున్నారు కృతి ఫ్యాన్స్. కానీ, ఈ అమ్మడుకు మళ్ళీ నిరాశే ఎదురయ్యింది. అనుకోని కారణాల వల్ల ఆమెను ఈ ప్రాజెక్టు నుంచి తీసేశారట మేకర్స్. ఈమేరకు అధికారిక ప్రకటన కూడా చేయనున్నారట మేకర్స్. ఇక ఈ న్యూస్ తెలియడంతో కృతి శెట్టి ఫ్యాన్స్ డిజప్పాయింట్ అవుతున్నారు.

ఇక కృతి శెట్టి ప్రెజెంట్ సినిమాల విషయానికి వస్తే, ప్రస్తుతం ఆమె తమిళంలో రెండు సినిమాలు చేస్తోంది. అందులో ఒకటి కార్తితో చేస్తున్న “వా వాతియార్” ఉంది. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ సినిమా త్వరలో విడుదల కానుంది.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
# చిత్ర
శుక్రవారం అక్టోబర్ 31 2025




అమ్రిత అయ్యర్ భారతీయ చిత్ర నటి, తమిళ సినీ పరిశ్రమలో ప్రధానంగా పనిచేశారు. బిగిల్, కాళి వంటి ప్రముఖ సినిమాల్లో పనిచేశారు. ఆమె థియేటర్లలోకి వచ్చిన మునుపటి చిత్రం బిగిల్ 2019 సంవత్సరంలో. బిగిల్‌లో కెప్టెన్ థెండ్రాల్ పాత్ర పోషించింది. గ్రామీణ చిత్రంలో వినయ్ రాజ్‌కుమార్‌తో కలిసి అమ్రిత కన్నడ అరంగేట్రం చేసింది. అమృత అయ్యర్ ప్రధానంగా తమిళం, తెలుగు భాషా చిత్రాలలో కనిపిస్తుంది. తాజాగా హనుమాన్ చిత్రం బ్లాక్ బస్టర్‌తో ఈ అమ్మడి పేరు ఇంటర్ నెట్ లో వైరల్ గా మారింది. ఈమె ఎవరు, డేట్ అఫ్ బర్త్ ఏంటి, ఎన్ని సినిమాలు చేసింది అంటూ గూగుల్‌లో తెగ వెతికేస్తున్నారు కుర్రాళ్లు. ఎప్పుడు ఈమె గురించి కొన్ని విషయలు తెలుసుకోవాలంటే ఇది చూడండి.. 14 మే 1994న తమిళనాడులోని చెన్నైలో తమిళ కుటుంబంలో జన్మించింది అందాల తార అమృత అయ్యర్. కర్ణాటకలోని బెంగళూరులో పెరిగింది. ఆమె సెయింట్ జోసెఫ్ కాలేజ్ ఆఫ్ కామర్స్ నుండి బ్యాచిలర్ ఆఫ్ కామర్స్ డిగ్రీని పూర్తి చేసింది. ఆ తర్వాత మోడల్‌గా మారి తమిళం, తెలుగు భాషల్లో నటిగా తన కెరీర్‌ను కొనసాగించింది. 2021లో కిషోర్ తిరుమల దర్శకత్వంలో వచ్చిన రెడ్‌లో రామ్ పోతినేని సరసన తెలుగు చలనచిత్ర అరంగేట్రం చేసింది. అదే ఏడాది తెలుగు స్టార్ యాంకర్ ప్రదీప్ మాచిరాజు హీరోగా నటించిన 30 రోజుల్లో ప్రేమించడం ఎలా అనే చిత్రంలో హీరోయిన్ గా చేసింది. అదే ఏడాది విష్ణు సరసన అర్జున ఫాల్గుణ మూవీలో నటించింది. 2024లో సంక్రాంతి కనుక జనవరి 12న విడుదలైన తెలుగు సూపర్ హీరో చిత్రం హనుమాన్ సినిమాలో తేజ సజ్జకి జోడిగా కథానాయకిగా నటించి ఆకట్టుకుంది. ఈ చిత్రం బ్లాక్ బస్టర్ కావడంతో పాటు ఈ ఏడాది సంక్రాంతి విన్నర్?గా నిలిచింది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం అక్టోబర్ 31 2025


టాలీవుడ్ యంగ్ హీరో అడివి శేష్, మృణాల్ ఠాకూర్ జంటగా నటించిన అవెయిటెడ్ యాక్షన్ థ్రిల్లర్ 'డెకాయిట్'. ఇప్పటికే రిలీజ్ అయిన ఫైర్ గ్లింప్స్, లుక్స్ వేరే లెవల్‌లో ఉండగా... మూవీ రిలీజ్ కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. పలుమార్లు వాయిదా పడిన ఈ మూవీ రిలీజ్ డేట్‌ను తాజాగా అఫీషియల్‌గా కన్ఫర్మ్ చేశారు. వచ్చే ఏడాది మార్చి 19న 'డెకాయిట్' మూవీ రిలీజ్ చేయనున్నట్లు మూవీ టీం సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. 'ఈసారి మామూలుగా ఉండదు. ఇక వెనక్కి తిరిగి చూడం. ఈ ఉగాది డెకాయిట్ వచ్చేస్తోంది.' అంటూ హీరో అడివి శేష్ రాసుకొచ్చారు. ఈ మేరకు ఓ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. అడివి శేష్ ఖైదీ రోల్‌లో కనిపించనుండగా.... మృణాల్ జూలియట్ రోల్‌లో నటించనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే షూటింగ్ చాలా వరకూ పూర్తైనట్లు తెలుస్తోంది. రీసెంట్‌గా షూటింగ్‌లో జరిగిన ప్రమాదంలో హీరో హీరోయిన్లకు గాయాలు కాగా షెడ్యూల్‌కు కాస్త బ్రేక్ పడినట్లు టాక్ వినిపిస్తోంది. మళ్లీ తిరిగి షూటింగ్ ప్రారంభం కాగా రాబోయే ఉగాదికి సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. మహారాష్ట్రలోని ధూలే ఏరియాలో పుట్టిన మృణాల్ ఠాకూర్.. ముంబైలోనే తన స్కూలింగ్, కాలేజీ పూర్తిచేసింది. మాస్ మీడియాలో కోర్స్ చేసిన మృణాల్.. 2012లో 'ముజ్ సే కుచ్ కెహెతి.. యే కామోషీయన్' అనే టీవీ సీరియల్ ద్వారా కెరీర్ ప్రారంభించింది. ఆ తర్వాత 2014లో 'కుంకుమ్ భాగ్య' సీరియల్ తో మంచి గుర్తింపు దక్కించుకుని, తన మొదటి సినిమా వట్టిదండు(మరాఠీ)తో సినీ నటిగా అరంగేట్రం చేసింది. అలా 2018లో 'లవ్ సోనియా' అనే సినిమాతో బాలీవుడ్ లో డెబ్యూ చేసింది మృణాల్. తెలుగులో 'సీతారామం' సినిమాలో అవకాశం అందుకొని, సీత పాత్రలో తన నటనతో అందరి దృష్టిని తనవైపు తిప్పుకుంది. తెలుగుతో పాటు తమిళ, మలయాళం భాషలలో విడుదలైన ఈ సీతారామం మూవీ.. అన్నిచోట్లా ఫుల్ పాజిటివ్ రెస్పాన్స్ సొంతం చేసుకుంది. బాలీవుడ్ నుండి టాలీవుడ్ వరకు తన అందం, అభినయం, వ్యక్తిత్వంతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి మృణాల్ ఠాకూర్ ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీ హీరోయిన్‌గా మారింది. 'సీతారామం' చిత్రంతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీతో ఈ ఫస్ట్ మూవీతోనే బ్లాక్‌బస్టర్ అందుకుంది. ఆ తర్వాత వచ్చిన హాయ్ నాన్న, ది ఫ్యామిలీ స్టార్ చిత్రాలు నిరాశ పరచడంతో తెలుగులో ఆమెను మేకర్స్ పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం తెలుగులో అడివి శేష్ సరసన 'డెకాయిట్' అనే మూవీలో నటిస్తోంది. టాలీవుడ్‌పై సరైన అవకాశాలు లేకపోయినా ఇక్కడ ఆమెకు ఫ్యాన్స్‌కి కొదువలేదు. హాట్ హాట్ ఫోటో షూట్లతో అభిమానులకు అలరిస్తూనే ఉంటుంది.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
# చిత్ర
శుక్రవారం అక్టోబర్ 31 2025




ప్రగ్యాజైస్వాల్ ఓ రేంజ్ లో రెచ్చిపోతోంది. సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు ఘాటుగా అందాలను ఆరబోస్తూనే ఉంది ఈ బ్యూటీ. తెలుగులో ఈ మధ్య పెద్దగా అవకాశాలు రావట్లేదు. అఖండ సినిమా తర్వాత పెద్దగా అవకాశాలు రావట్లేదు ఈ బ్యూటీ. అప్పటి నుంచే సోషల్ మీడియాలో అందాలను ఆరబోస్తూ ట్రెండింగ్‌లో ఉండే విధంగా చూసుకుంటోంది. తాజాగా మరోసారి రెచ్చిపోయింది. ఈ సారి జాలి లాంటి డ్రెస్ వేసుకుని టాప్ అందాలను మొత్తం ఘాటుగా చూపించేసింది. అందం, అభినయం పుష్కలంగా ఉన్నప్పటికీ కొందరు ముద్దుగుమ్మలు అవకాశాలను దక్కించుకోవడంలో వెనుకబడుతుంటారు. సినీ రంగంలో స్థిరపడాలంటే టాలెంట్‌తో పాటు అదృష్టం కూడా ఉండాలని కొందరు భామలు నిరూపిస్తుంటారు. ఈ కోవలోకే వస్తారు ప్రగ్యా జైస్వాల్. అప్పుడెప్పుడో కంచె సినిమాతో ఎంట్రీ ఇచ్చి.. టాలెంటెడ్ నటిగా గుర్తింపు తెచ్చుకున్న ప్రగ్య.. ఒకటి ఆరా సినిమాలు తప్పించి పెద్దగా క్లిక్ కాలేదు.

1991 జనవరి 12న మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో జన్మించారు ప్రగ్య. పూణేలోని ప్రఖ్యాత సింబియాసిస్ లా స్కూల్‌లో న్యాయ శాస్త్రంలో పట్టా పొందారు. అనంతరం 2014లో పలు బ్యూటీ కాంటెస్ట్‌లలో పాల్గొన్న ప్రగ్యా జైస్వాల్ మోడల్‌గా దేశంలోని పలు టాప్ బ్రాండ్స్‌కు ప్రచార కర్తగా వ్యవహరించారు. ఈ క్రమంలోనే ఆర్ట్ అండ్ కల్చర్ విభాగంలో సాధించిన విజయాలకు గాను సింబియాసిస్ సాంస్కృతిక్ పురస్కార్‌నను ప్రగ్యా జైస్వాల్ అందుకున్నారు. ఈ క్రమంలో నటనపై ఆసక్తితో సినీరంగ ప్రవేశం చేసిన ప్రగ్యా జైస్వాల్.. 2014లో విరుట్టు అనే తమిళ్ సినిమాతో వెండితెరపై అడుగుపెట్టారు. ఆ తర్వాత 2015లో బిగ్‌బాస్ అభిజిత్ హీరోగా తెరకెక్కిన మిర్చి లాంటి కుర్రోడు సినిమాతో తెలుగువారిని పలకరించారు ప్రగ్య. ఈ క్రమంలో క్రియేటివ్ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో వరుణ్ తేజ్ హీరోగా నటించిన కంచెతో ఈ ముద్దుగుమ్మకు బ్రేక్ వచ్చింది. అందులో జమీందారు కూతురిగా, రాయల్ లుక్‌లో కనిపించిన ఈ అమ్మడు అందరి కళ్లలో పడ్డారు. ఈ దెబ్బతో తెలుగులో ప్రగ్యా జైస్వాల్ టాప్ హీరోయిన్ అవుతారని అంతా అనుకున్నారు.

సూర్య చిత్ర
నేటి దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం అక్టోబర్ 31 2025




పాదారణాలా పడుచు పిల్లగా తయారై, కళ్ళతో గాలం వేసి లాగారు. బంగారు అంచు కలిగిన ముదురు ఆకుపచ్చ పరికిణీలో బంగారం వలె మెరిసిపోయింది. విశాలమైన కళ్ళ మధ్య వెడల్పాటి బొట్టు, కుర్రకారు మనసుకు చక్కిలి గిలి పెట్టారు. పట్టు పరికిణి పావడాతో ఎంతో అందంగా ఆకర్షణీయంగా తయారయింది. 2015లో విడుదలైన టాప్ ర్యాంకర్స్, నాకైతే నచ్చింది చిత్రాలలో ఆమె హీరోయిన్ గా నటించడం జరిగింది. కోలీవుడ్ లో కూడా ఓ మూవీ చేస్తున్న సోనీ చరిష్టా తగినంత గుర్తింపు తెచ్చుకోలేకపోయింది. అందం, అభినయం ఉన్నా.. ఆమెకు సరైన బ్రేక్ రాలేదు. మోడల్‌గా కెరీర్ మొదలుపెట్టి... 2005లో ప్లీజ్ నాకు పెళ్లైంది సినిమాతో... టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చింది సోనీ చరిష్టా. ఈ నేపాలీ బ్యూటీకి ఆ సినిమా కలిసి రాలేదు. ఆ తర్వాత... యుగళగీతం, ప్రేమ ఒక మైకం, మిస్టర్ రాజేష్, నాకైతే నచ్చింది, టాప్ ర్యాంకర్స్ వంటి సినిమాల్లో చేసింది. అదే సమయంలో బుల్లి తెరపైనా కనిపిస్తూ... సీరియల్స్‌లో మంచి పేరు తెచ్చుకుంది. ఇప్పుడు సౌత్ ఇండస్ట్రీలో సినీ ఆఫర్లు కొట్టేస్తున్న ఈ సొగసుల సుందరికి... బాలీవుడ్ నుంచి కూడా ఛాన్సులు వస్తున్నాయి. అందంతోపాటూ... ఆహార్యంతోనూ కట్టిపడేసే సోనీ చరిష్టా క్యూట్ ఫొటోస్ మీకోసం.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్ర
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం అక్టోబర్ 31 2025




రకుల్ ప్రీత్ సింగ్ లేటెస్ట్ ఫోటోలతో సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంటారు. స్టైలిష్ లుక్‌లో ఆమె తాజాగా జరిపిన ఫోటోషూట్ ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ అవుతున్నది. స్టార్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆమె 'వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్' సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకుల గుండెల్లో చోటు సంపాదించారు. ఈ సినిమా రకుల్ కెరీర్‌లో టర్నింగ్ పాయింట్‌గా మారింది. తర్వాత వరుసగా స్టార్ హీరోల సరసన నటించి తనకంటూ ప్రత్యేకమైన క్రేజ్ తెచ్చుకుంది. రకుల్ ఢిల్లీలోని ఒక మిలటరీ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న కుటుంబంలో జన్మించారు. చిన్నప్పటి నుంచే క్రమశిక్షణ, డెడికేషన్‌తో ఎదిగిన ఆమె కాలేజీ చదువుకునే రోజుల్లోనే మోడలింగ్ ప్రారంభించారు. కేవలం 18 ఏళ్ల వయసులో పాకెట్ మనీ కోసం చేసిన ఆ ప్రయత్నమే తర్వాత ఆమె కెరీర్‌కి బాట వేసింది. రకుల్ ప్రీత్ సింగ్ 2009లో కన్నడ సినిమా 'గిల్లి' తో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారు. కానీ ఆమెకు తెలుగు సినిమాల్లో అవకాశం రావడం కొంచెం ఆలస్యమైంది. టాలీవుడ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ రూపొందించిన 'దేశముదురు'లో తొలుత రకుల్‌నే హీరోయిన్‌గా అనుకున్నారు. అయితే కొన్ని కారణాల వల్ల ఆమె ఆ ఆఫర్‌ను తిరస్కరించడంతో, ఆ అవకాశం హన్సిక మోత్వానీకి దక్కింది. 2011లో 'కెరటం' చిత్రంతో తెలుగువారిని పలకరించిన రకుల్, అసలు బ్రేక్ మాత్రం సందీప్ కిషన్ హీరోగా వచ్చిన 'వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్'తో పొందారు. ఆ తర్వాత ఆమె వెనుదిరిగి చూసుకోవాల్సిన అవసరమే రాలేదు. అల్లుఅర్జున్, రామ్ చరణ్, మహేష్‌బాబు, జూనియర్ ఎన్టీఆర్, రవితేజ వంటి అగ్ర హీరోలతో నటించే అవకాశం వచ్చింది. రకుల్ ప్రీత్ సింగ్ బాలీవుడ్ నటుడు, నిర్మాత జాకీ భగ్నానీతో ప్రేమలో పడ్డారు. కొన్నేళ్లు డేటింగ్ చేసిన ఈ జంట ఇటీవలే పెళ్లి చేసుకున్నారు. వీరిద్దరూ సోషల్ మీడియాలో ఫ్యాన్స్‌కి గోల్స్ ఇస్తూ, ఫోటోలతో అభిమానుల గుండెల్లో స్థానాన్ని సంపాదించుకున్నారు. ఇటీవల జరిగిన దీపావళి సంబరాల్లో రకుల్ పంచుకున్న ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఆమె ధరించిన లెహంగాలో అందం ఆరాధనీయంగా ఉందని అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రస్తుతం ఆమె కమల్ హాసన్ సరసన 'ఇండియన్ 3', అలాగే అజయ్ దేవగన్తో 'దే దే ప్యార్ దే 2' చిత్రాల్లో నటిస్తున్నారు. ఈ సినిమాలతో మరోసారి రకుల్ బాక్స్ ఆఫీస్ దుమ్ము రేపే అవకాశం ఉంది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం అక్టోబర్ 31 2025





'పేట' సినిమా ద్వారా తమిళ ప్రేక్షకులకు పరిచయమైన మాళవికామోహనన్... ఆమె తొలిసారి దుల్కర్ సల్మాన్‌తో కలిసి 'పట్టంపోలే' అనే చిత్రలో నటించగా, ఆ తర్వాత 'మాస్టర్', 'తంగలాన్' వంటి హిట్ చిత్రాల్లో నటించారు. ప్రముఖ కెమెరామెన్ కె.యు.మోహనన్ కుమార్తె అయినప్పటికీ ఆమె ఆరంభం నుండి తన టాలెంట్‌తో మంచి గుర్తింపు సంపాదించుకుంది. అయితే తాజాగా సినీ కెరీర్‌లో ముందుకు సాగుతున్న కొద్దీ, తన పాత్రల ఎంపికలో స్పష్టమైన మార్పు కనిపిస్తోందని మాళవిక మోహనన్ తెలిపారు. ఇటీవల హృదయపూర్వం చిత్రంతో ప్రేక్షకులను పలకరించిన ఆమె, త్వరలో ప్రభాస్‌తో రాజాసాబ్, కార్తీతో సర్దార్ 2 సినిమాల్లో నటించనున్నారు. రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ... మాళవిక ఇలా చెప్పారు.. "సినీ పరిశ్రమలోకి కొత్తగా వచ్చినప్పుడు, పెద్ద హీరోలతో, స్టార్ డైరెక్టర్లతో పనిచేయడం ద్వారా త్వరగా కెరీర్‌లో ముందుకు వెళ్లాలని చాలా మంది భావిస్తారు. నేను మొదట్లో అలాగే అనుకున్నా. కానీ కాలక్రమేణ ఆ ఆలోచన మారింది. ఇప్పుడు మాత్రం ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోవాలంటే బలమైన పాత్రలు చేయడం చాలా ముఖ్యం అని నమ్ముతున్నాను. పెద్ద సినిమాల్లో భాగమవ్వడం ఒక అవకాశం కావచ్చు. కానీ ఆ సినిమా లోపల మన పాత్ర బలంగా లేకపోతే, ప్రేక్షకులు గుర్తు పెట్టుకోరు. అందుకే అవకాశాలు ఆలస్యంగా వచ్చినా శక్తిమంతమైన కథల్లో నటించి, మనకంటూ ప్రత్యేకమైన స్థానం ఏర్పరచుకోవాలి. బాలీవుడ్‌లో కూడా ఇలాంటి ఉత్తేజకరమైన ప్రాజెక్టుల్లో భాగం కావాలని ఆశపడుతున్నా" అని మాళవిక స్పష్టం చేశారు. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ తెలుగులో రెబల్‌స్టార్ ప్రభాస్ సరసన 'రాజాసాబ్' సినిమా చేస్తోంది. ఇటీవలే రాజాసాబ్ ట్రైలర్ విడుదలవగా.. అందులో ప్రభాస్‌తో మాళవిక కెమిస్ట్రీ, గ్లామర్ డోస్ కుర్రకారును ఫిదా చేశాయి. ఈ సినిమా చేస్తుండగానే తెలుగులో మరో బంపర్ ఆఫర్ ఈ బ్యూటీకి దక్కినట్లు తెలుస్తోంది. ఏకంగా మెగాస్టార్ చిరంజీవి సినిమాలో నటించే ఛాన్స్ కొట్టేసిందట. 'వాల్తేరు వీరయ్య' సినిమా తర్వాత చిరంజీవి-డైరెక్టర్ బాబీ కాంబోలో మరో క్రేజీ యాక్షన్ ఎంటర్‌టైనర్ సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో కథానాయిక పాత్ర కోసం మాళవిక పేరు పరిశీలనలో ఉందని సమాచారం. అయితే ఇందులో ఇద్దరు కథానాయికలకు చోటుండగా.. ఒక పాత్ర కోసం మాళవిక పేరు పరిశీలిస్తున్నారట.



మలయాళ కుట్టి అనుపమ పరమేశ్వరన్ గురించి ప్రత్యేకమైన పరిచయం అవసరంలేదు. అవడానికి మలయాళ బ్యూటీ అయినప్పటికీ తెలుగులోనే ఆమె మంచి క్రేజ్ తెచ్చుకుంది. అక్కడికంటే ఇక్కడే ఆమెకు ఎక్కువ అవకాశాలు వచ్చాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆమె నటించిన తొలి సినిమా ప్రేమమ్ ను అదే పేరుతో తెలుగులో రీమేక్ చేసిన విషయం తెలిసిందే. మాతృకలో చేసిన అదే పాత్రను తెలుగు రీమేక్‌లో కూడా చేసింది అనుపమ. అలా టాలీవుడ్‌లో అడుగుపెట్టిన ఈ బ్యూటీ మొదటి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది. ఆ తరువాత కూడా వరుస అవకాశాలను అందుకుంది. ఇదిలా ఉంటే, తాజాగా ఆమె "బైసన్" సినిమా చేసింది. తమిళ స్టార్ విక్రమ్ కుమారుడు ధృవ్ విక్రమ్ హీరోగా వచ్చిన ఈ సినిమాను దర్శకుడు మారి సెల్వరాజ్ తెరకెక్కించాడు. రూరల్ స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ సినిమా ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాలో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటించింది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అనుపమ తన కెరీర్ మొదట్లో ఎదుర్కొన్న ట్రోలింగ్ గురించి ఎమోషనల్ కామెంట్స్ చేసింది. ఈ సంధర్బంగా ఆమె మాట్లాడుతూ.. "నా తొలిచిత్రం ప్రేమమ్. ఈ సినిమా విడుదల తర్వాత నాపై వచ్చిన ట్రోలింగ్స్‌తో చూసి చాలా భయమేసింది. చాలా మంది నాకు నటనే రాదు అంటూ దారుణమైన కామెంట్స్ చేశారు. నా సొంత సినిమా ఇండస్ట్రీ నుంచే నేను విమర్శలు ఎదుర్కొన్నాను. కానీ, వాటిని ఎప్పుడు పట్టించుకోలేదు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఈ స్థాయికి చేరుకున్నాను. ఇప్పుడు నన్ను నేను చూసుకొని గర్వపడుతున్నాను" అంటూ ఎమోషనల్ కామెంట్స్ చేసింది అనుపమ. ప్రస్తుతం ఆమె చేసిన ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తెలుగులో ప్రేమమ్ మూవీతో మంచి క్రేజ్ తెచ్చుకున్న ఈ ముద్దుగుమ్మ, ఆ, ఆ సినిమాలో తన నటనతో అందరినీ ఆకట్టుకుంది. తర్వాత ఉన్నది ఒక్కటే జిందగీ, కార్తికేయ2, ఇలా చాలా సినిమాల్లో నటించి మెప్పించింది.

వరసగా బ్లాక్ బస్టర్స్ అందుకున్న కూడా ఈ ముద్దుగుమ్మ మాత్రం స్టార్ స్టేటస్ అందుకోలేకపోయిందనే చెప్పాలి. వరసగా సినిమాలు చేస్తూ సూపర్ హిట్స్ తన ఖాతాలో వేసుకుంటుంది. అయినప్పటికీ ఈ ముద్దుగుమ్మకు మాత్రం స్టార్ ఇమేజ్ రాలేదు. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ, పసుపు రంగు సల్వార్‌కమీజ్‌లో వైట్‌కలర్ చున్నీతో దిగిన ఫొటోస్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. కంటి చూపుతోనే కుర్రకారు మనసుదోచేస్తుంది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర





నెటిజన్స్ ని పిచ్చెక్కిస్తోంది. తాజాగా ఆమె తన లేటెస్ట్ ఫోటో షూట్ ను సోషల్ మీడియాలో షేర్ చేసింది. బ్లూ కలర్ శారీలో ఒరా చూపుతో కుర్రాళ్లకు అందాల వల విసిరింది. ఆ ఫోటోలు చూసిన నెటిజన్స్ సైతం సమంత అందానికి ఫిదా. మరి లేట్ ఎందుకు ఆమె అందాన్ని మీరు కూడా చూసి ఆస్వాదించండి. అనారోగ్య సమస్యలతో కొంతకాలం సినిమాలకు బ్రేక్ ఇచ్చిన సామ్ మళ్ళీ కమ్ బ్యాక్ ఇచ్చింది. ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉంది. తాజాగా తన తదుపరి ప్రాజెక్ట్ 'మా ఇంటి బంగారం' సినిమాను పూజ కార్యక్రమాలతో అనౌన్స్ చేసింది. లేడీ ఓరియంటెడ్ సినిమాగా రూపొందుతున్న ఈ చిత్రానికి నందిని దర్శకత్వం వహిస్తున్నారు. 'ఓ బేబీ' బ్లాక్ బస్టర్ తర్వాత నందిని- సామ్ కాంబోలో వస్తున్న ఈ సినిమా పై అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ సినిమతో పాటు సామ్ రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో రక్త బ్రాహ్మాండ్ వెబ్ సీరీస్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే.. సామ్ డైరెక్టర్ రాజ్ నిడిమోర్ ప్రేమలో ఉన్నారంటూ గత కొద్దిరోజులుగా నెట్టింట పుకార్లు షికారులు చేస్తున్నాయి. దీనికి తోడు ఇటీవలే సమంత రాజ్ ఫ్యామిలీతో కలిసి దీపావళి సెలబ్రేట్ చేసుకోవడం ఈ వార్తలకు మరింత బలాన్ని చేకూర్చింది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం అక్టోబర్ 31 2025




ఇండియన్ సినిమా గర్వించదగిన హీరోయిన్, స్వర్గీయ శ్రీదేవి నటవారసురాలిగా బాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన జాన్వీ కపూర్ తన సినిమాలను ఆచితూచి ఎంపిక చేసుకొంటున్నది. అందం, అభినయంతో ఆకట్టుకొంటున్న ఈ యువ సుందరి సోషల్ మీడియాలో యమ యాక్టివ్‌గా ఉంటూ అభిమానులను ఆకట్టుకొంటున్నారు. అయితే తాజాగా తన ఇన్స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఫోటోలు వైరల్‌గా మారాయి. ఆ ఫోటోల్లో ఎంత హాట్‌గా కనిపిస్తుందో మీరే చూడండి...

బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ తాజాగా కాజోల్ – ట్వింకిల్ హోస్ట్ చేస్తున్న టాక్ షో 'టూ మచ్ విత్ కాజోల్ అండ్ ట్వింకిల్' లో పాల్గొంది. ఈ షోలో ఆమె తన రూపం, బ్యూటీ స్టాండర్డ్స్, సర్జరీలపై మొదటిసారిగా ఓపెన్‌గా మాట్లాడింది. ఆమె చెప్పిన మాటలు ప్రస్తుతం బాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. అయితే ఆమె రూపం, లుక్స్, సర్జరీ రూమర్స్ పై సోషల్ మీడియాలో తరచూ చర్చ జరుగుతూ ఉంటుంది. ఈ నేపథ్యంలో తాజాగా జాన్వీ కపూర్ స్వయంగా తన ప్లాస్టిక్ సర్జరీ విషయంపై స్పందించి సంచలన వ్యాఖ్యలు చేసింది. ఇంతకీ ఏమన్నారంటే?

జాన్వీ మాట్లాడుతూ... "ఇందులో దాచేది ఏం లేదు. నేను కొన్ని కాస్మెటిక్ ఎన్‌హాన్స్‌మెంట్స్ చేసుకున్నా.. కానీ అవన్నీ నేను చాలా జాగ్రత్తగా, ఆలోచించి చేసుకున్న నిర్ణయాలే. ఏది చేసినా నేను 'ఇంటెలిజెంట్‌గా, కన్జర్వేటివ్‌గా'వ్యవహరించాను. అందులో మా అమ్మ శ్రీదేవి సలహా, మార్గదర్శకత్వం కూడా ఉంది. ఆమె నాకు ఆ సమయంలో సపోర్ట్‌గా నిలిచింది," అని జాన్వీ తెలిపారు. తన సర్జరీ నిర్ణయం వెనుక తల్లి శ్రీదేవి ప్రభావం ఉందని చెప్పింది. "అమ్మ ఎప్పుడూ చెబుతూ ఉండేది ఏదైనా చేసేముందు ఆలోచించు, అది నీకు అవసరమా అనే ప్రశ్న వేసుకో'అని. అదే నాకు మార్గదర్శకం అయ్యింది"అని చెప్పారు. జాన్వీ కపూర్ మాట్లాడుతూ, "కాస్మెటిక్ వీడియోలు చూసి యువత తప్పు నిర్ణయాలు తీసుకోవద్దు. సోషల్ మీడియాలో కొందరు తప్పుడు సలహాలు ఇస్తారు. ఎవరో డాక్టర్‌లుగా నటిస్తూ, ఒక నటికి చేసిన సర్జరీల లిస్ట్ చూపిస్తూ వీడియోలు చేస్తారు. అలా నా ఫోటో పెట్టి 'బఫెలో ప్లాస్టీ' చేసుకుందట అని చెప్పారు. నేను చూసి షాక్ అయ్యా. అలాంటి తప్పుడు సమాచారం విని ఎవరైనా యువతి ప్రయత్నించి ఏదైనా తప్పు జరిగితే, అది భయంకరమైన విషయం.



మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. తాజాగా ఈమె ఇన్ స్టాగ్రామ్ వేదికగా తన హాట్ ఫొటోలను షేర్ చేసింది. ఆకాంక్ష పూరి.. తెలుగు ప్రేక్షకులకు ఈమె ఎక్కువగా తెలియకపోయినప్పటికీ బాలీవుడ్ వాళ్లకు మాత్రం బాగానే తెలుస్తుంది. మోడల్ గా కెరియర్ ప్రారంభించిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత తమిళ్, కన్నడ, హిందీ, మలయాళ భాషల్లోనీ టీవీ ఛఆనెళ్లలో పని చేసింది. అలాగే హిందీ బిగ్ బఛానల్లలోజి2లోకి ఎంట్రీ ఇచ్చి మరింత ఛానల్లలోజిసంపాధించిందీ ముద్దుగుమ్మ ఆకాంక్ష పూరి. టీవీ షోలు మాత్రమే కాకుండా తమిళ అలెక్సా పాండియన్, యాక్షన్, మలయాళంలోల ఫ్రైస్ ద లార్డ్, సామ్రాజ్యం 2 సన్ ఆఫ్ అలెగ్జాండర్, అమర్ అక్బర్ ఆంటోని వంటి చిత్రాల్లోనూ నటించి మెప్పించింది. అలాగే కన్నడలోనూ ఓ సినిమా చేసిన ఈ క్యూట్ బ్యూటీ హిందీలో కాలెండర్ గర్ల్స్ అని చిత్రంలోనూ నటించి తన టాలెంట్ ప్రూవ్ చేసుకుంది. ఓవైపు సినిమాలు, టీవీ షోలు చేస్తూ బిజీగా ఉంటూనే మరోవైపు సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా ఉంటుంది ఆకాంక్ష పూరి. న అందమైన హాట్ హాట్ ఫొటోలను షేర్ చది. అందులో అందాలు ఆరబోసి నెట్టింట వైరల్ గా మారింది. పద్ధతైన లెహంగానే వేసుకున్నప్పటికీ ఎద అందాలు హైలెట్ అయ్యాడు. నడుము అందాలు కూడా క్లియర్ గా కనిపిస్తున్నాయి. మోడల్ గా కెరియర్ ప్రారంభించిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత తమిళ్, కన్నడ, హిందీ, మలయాళ భాషల్లోనీ టీవీ ఛఆనెళ్లలో పని చేసింది.



హీరోయిన్ తమన్నా అందం రోజు రోజుకు పెరుగుతుందా అంటే అవుననే సమాధానం వస్తోంది. ఇటీవల ఫుల్ గ్లామర్ ట్రీట్‌తో ఈ పాల బుగ్గల సుందరి అదరగొడుతోంది. ఆమె తెలుగు సినిమాల్లో కనిపించి చాలాకాలం అయినప్పటికి తెలుగు స్టార్ హీరోయిన్స్ లిస్ట్‌లో తమన్నా పేరు ఇప్పటికి టాప్‌లోనే ఉంటోంది. తమన్నా క్రేజ్ ఏమాత్రం చెక్కు చెదరలేదు. ఇండస్ట్రీకి వచ్చి 20 ఏళ్లు కావస్తోన్న తమన్నాలో ఎటువంటి మార్పు లేదు. తమిళ, తెలుగు, హిందీ భాషల్లో నటించిన తమన్నా ఫుల్ పాపులారిటీని సంపాదించుకుంది. ముఖ్యంగా తమన్నా తెలుగు సినిమాల ద్వారానే బాగా ఫేమస్ అయింది. తెలుగు స్టార్ హీరోల అందరితోనూ నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం సినిమాల కన్నా వెబ్ సరీస్‌ల్లోనే ఎక్కువగా నటిస్తోంది. తన తోటి హీరోయిన్లు కాజల్, నయనతార, రకుల్, సమంత వంటి వారంతా పెళ్లి చేసుకోగా, తమన్నా మాత్రం ఇంకా సినిమాల్లో నటిస్తునే ఉంది.

ఆ మధ్య తమన్నాకు ఆఫర్లు తగ్గినప్పటికీ తిరిగి పుంజుకుని వరుస సినిమాల్లో నటిస్తోంది. ముఖ్యంగా బాలీవుడ్ సినిమాలతో పాటు, వెబ్ సిరీస్‌ల్లో నటిస్తూ బిజీగా హీరోయిన్‌గా మారిపోయింది. తమన్నా ఇటీవల కొన్ని ఐటం సాంగ్స్ చేసింది. జైలర్, స్త్రీ2 వంటి సినిమాల్లో ఐటెమ్ సాంగ్స్‌లో తన డ్యాన్స్, ఫిజిక్‌తో కుర్ర కారుకు చెమటలు పట్టించింది. ఇటీవలే రైడ్-2 సినిమాలో మరో ఐటమ్ సాంగ్‌తో అమ్మడు మెరిసింది. ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ అజయ్ దేవగన్ హీరోగా నటించారు. ఇటీవల ఈ సినిమాలోని ఐటం సాంగ్‌ను చిత్ర యూనిట్ విడుదల చేశారు. ఈ సాంగ్‌లో తమన్నా తనదైన శైలిలో అందాలను ఆరబోసింది. ఇంకా చెప్పాలంటే కాస్తా ఓవర్‌గానే తన ఎద అందాలను ప్రదర్శించింది తమన్నా.

నేటి దినపత్రిక
# సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం





నవ దళపతి సుధీర్‌బాబు, బాలీవుడ్ పవర్‌హౌస్ సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రలలో నటిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ జటాధర. అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించే ఈ పాన్-ఇండియా ద్విభాషా చిత్రానికి వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించారు. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని ఉమేష్ కుమార్ బన్సల్, శివిన్ నారంగ్, అరు?ణ అగర్వాల్, ప్రేరణ అరోరా, శిల్పా సింగ్‌హల్, నిఖిల్ నందా నిర్మించారు. ఈ చిత్రంలో శిల్పా శిరోద్కర్ కీలక పాత్ర పోషించారు. జటాధర నవంబర్ 7న హిందీ, తెలుగు భాషల్లో విడుదల కానుంది. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**చాలా ఏళ్ల తర్వాత మళ్లీ ఈ సినిమాతో తెలుగులో రీ ఎంట్రీ ఇస్తున్నారు. ఇందులో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది ?**

బ్రహ్మ తర్వాత ఈ సినిమాతో మళ్లీ తెలుగులోకి వస్తున్నాను. చాలా ఆనందంగా ఉంది. ఇందులో శోభ అనే క్యారెక్టర్ కనిపిస్తాను. చాలా ఇంట్రెస్టింగ్ క్యారెక్టర్. తనకి డబ్బంటే అత్యాశ. ఎలాగైనా సరే రిచ్ అయిపోవాలి అనుకునే క్యారెక్టర్. సినిమాలో చాలా ఇంపార్టెంట్ రోల్ ప్లే చేస్తుంది.

**ఈ క్యారెక్టర్ ప్లే చేయడం చాలా చాలెంజింగ్‌గా అనిపించింది. ఎందుకంటే ఇలాంటి క్యారెక్టర్ నేనెప్పుడూ చేయలేదు. అయితే మా డైరెక్టర్స్ క్లియర్ విజన్, సపోర్ట్ తో ఈ క్యారెక్టర్ని చేయగలిగాను?**

జటాధరతో రీఎంట్రీ ఇవ్వడం చాలా ఆనందంగా ఉంది.

**సుధీర్ బాబుతో వర్క్ చేయడం ఎలా అనిపించింది ?**

సుధీర్ బాబుతో కలిసి వర్క్ చేయడం మంచి ఎక్స్పీరియన్స్. ఈ జనరేషన్ యాక్టర్స్ నుంచి చాలా విషయాలు నేర్చుకో వచ్చు. సుదీర్ బాబు గారు చాలా డెడికేషన్ తో ఈ ప్రాజెక్టు చేశారు. తన 100% ఎఫర్ట్ పెట్టారు. ఆయనతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం వండర్ఫుల్ ఎక్స్‌పీరియన్స్. సుధీర్ బాబు మాకు రిలేటివ్. అయినప్పటికీ మేము చాలా ప్రొఫెషనల్ గా ఉంటాము. సెట్ లోకి ఎంటర్ అయిన తర్వాత మేము కేవలం యాక్టర్స్ మాత్రమే. ఈ సినిమా ట్రైలర్ ని మహేష్ బాబు గారి లాంచ్ చేశారు కదా.. ఎలా అనిపించింది. మహేష్ బాబు గారు మా ట్రైలర్ లాంచ్ చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఆయన ఇండస్ట్రీ లోకి వెల్కం చెప్పడం మరింత హ్యాపీనెస్ ఇచ్చింది.

**బ్రహ్మకి ఇప్పటికీ తెలుగు ఇండస్ట్రీలో ఎలాంటి మార్పులు గమనించారు?**

పరిశ్రమ చాలా అభివృద్ధి చెందింది. కంటెంట్ పరంగా టెక్నికల్ గా చాలా అడ్వాన్స్ అయ్యాము. ప్రస్తుతం తెలుగు సినిమా బెస్ట్ పేజ్ లో ఉంది.

**జటాధర ఎలాంటి సినిమా?**

ఇది మంచి సూపర్ నేచురల్ థ్రిల్లర్. స్టన్నింగ్ విజువల్స్ ఉంటాయి. ఎమోషన్స్ కూడా చాలా అద్భుతంగా ఉంటాయి. మంచి మ్యూజిక్ ఉంటుంది.

నేటి దినపత్రిక
# సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం అక్టోబర్ 31 2025














నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర



సప్తమి గౌడ